# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక


సంపుటి: 3 | సంచిక: 333 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 30 జులై 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

# ఢిల్లీలో టీపీసీసీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం



న్యూఢిల్లీ, జులై 29 (నమస్తేఉదయం)

తెలంగాణ కాంగ్రెస్‌పై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. ఇవాళ ఢిల్లీలో ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన తెలంగాణ కాంగ్రెస్ కో ఆర్డినేషన్ కమిటీ కీలక మీటింగ్ కొనసాగుతోంది. పార్టీ, ప్రభుత్వ కార్యాచరణపై దృష్టి సారించిన అధిష్టానం సంస్థాగత మార్పులు చేర్పులపై కసర్తతు చేస్తోంది. ఇక స్థానిక ఎన్నికల నిర్వహణపై పార్టీ పెద్దలు ఈ సమావేశంలో కీలక కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై కూడా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజన తదితరులు పాల్గొన్నారు.




### పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లుకు
# లోక్‌సభ ఆమోదం

**పరీక్షల అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా**

**ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు.. మూడు నెలల్లోగా తీర్పునకు నిబంధన**

**నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు, మంత్రి రాజీనామా నేపథ్యంలో ఈ పరిణామం**

**పరీక్షల వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి**

న్యూఢిల్లీ, జులై 29 (నమస్తేఉదయం)

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన పరీక్షల పేపర్ లీకేజీలు, అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు-2026'కు లోక్‌సభ బుధవారం ఆమోదముద్ర వేసింది. రెండు రోజుల పాటు వాడివేడిగా సాగిన చర్చల అనంతరం వాయిస్ ఓటు ద్వారా ఈ కీలక బిల్లును సభ ఆమోదించింది. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. 2024 నాటి ..మిగతా 2లో

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..
## 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్

**తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ**

**ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన**

**దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన**




హైదరాబాద్, జులై 29 (నమస్తేఉదయం)

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్ట నున్నారు. ఈ మేరకు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు**

తాజా నోటిఫికేషన్ల ప్రకారం, అత్యధికంగా పోలీసు శాఖలోనే పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 148 ..మిగతా 2లో



### అమిత్ షాపై రాహుల్ గాంధీ
# మరోసారి ఆరోపణలు

**బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎప్పటికీ**

**క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ**

**విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని ఆరోపణ**

**మేకులున్న లాఠీలు, షాక్ బ్యాటన్ల ప్రస్తావన**

**అమిత్ షా పోలీసులతో మాట్లాడారని వ్యాఖ్య**

**రాహుల్ ఆరోపణలను ఖండించిన కేంద్రం**

న్యూఢిల్లీ, జులై 29 (నమస్తేఉదయం)

లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పేందుకు కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు. జంతర్‌మంతర్‌లో నిరసన తెలిపిన ...మిగతా 2లో

# వారి హయాంలోనే కట్టడం.. కూలడం చూశాం

**కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు**

**దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు**

**ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ**

2లో..



### ట్రైనీ ఐపీఎస్
# ఉదయ్ కృష్ణరెడ్డికి రిమాండ్

**ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపుల కేసు**

**ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణ రెడ్డికి ఆగస్టు 11 వరకు రిమాండ్**

**చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు**

**తమది ఇద్దరి అంగీకారంతో కూడిన సంబంధమని నిందితుడి వాదన**

**ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన ఉదయ్**

2లో..





# మెట్రోలో ప్రయాణించిన సీఎం విజయ్

చెన్నై జులై 29 (నమస్తేఉదయం)

తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ తన మార్క్ పాలన చూపిస్తున్నారు. ఓ కుర్ర ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకుంటే...ప్రజలకు ఎలాంటి కష్టాలు రాబోవని నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు, అనేక రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, సరికొత్త పాలన అందిస్తున్నారు. ఇక లేటెస్ట్ గా చెన్నై మెట్రోలో ప్రయాణించి అందరికి షాక్ ఇచ్చారు సీఎం విజయ్. మెట్రో రైలులో ఓ సామాన్య ప్రయాణికుడి లాగా బుధవారం ప్రయాణించారు. నందనం వరకు మెట్రోలో వెళుతూ తోటి ప్రయాణికులతో సరదాగా మాట్లాడి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విజయ్ ని చూసి ప్రయాణికులు, అభిమానులు ఉత్సాహంతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ వీడియో వైరల్ గా మారింది.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

మొదటి పేజీ తరువాయి...

సివిల్ సబ్-ఇన్‌స్పెక్టర్లు, 14 రిజర్వ్ ఎస్సై, 12 రిజర్వ్ ఎస్సై, 3 రిజర్వ్ ఎస్సై, 23 అసిస్టెంట్ ఎస్సై, 24 పోలీస్ కానిస్టేబుల్, 20 పోలీస్ కానిస్టేబుల్ డ్రైవర్, 7 పోలీస్ కానిస్టేబుల్ మెకానిక్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. రెండో నోటిఫికేషన్ కింద స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో 1,380 కానిస్టేబుల్, 44 ఎస్సై పోస్టులను భర్తీ చేయబోతున్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ డ సివిల్ డిఫెన్స్ విభాగంలో 751 ఫైర్ ఫైటర్లు, 39 స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇక జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగంలో 14 డిప్యూటీ జైలర్ (పురుషులు), ఒక డిప్యూటీ జైలర్ (మహిళ), 196 వార్డర్ (పురుషులు), 12 వార్డర్




(మహిళ) ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు.

**అభ్యర్థులకు కీలక సూచనలు**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నోటిఫికేషన్లలోని వివరాలను క్షుణ్ణంగా చదివి, అర్హతలను నిర్ధారించుకున్న తర్వాత అధికారిక వెబ్‌సైట్ tgprb.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా, అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందే సివిల్ సర్జన్‌తో వైద్య పరీక్షలు చేయించుకుని, తాము నిర్దేశిత శారీరక, వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నామో లేదో నిర్ధారించుకోవాలని ఆయన హితవు పలికారు. దీనివల్ల తదుపరి దశలో నిరాశకు గురికాకుండా ఉండవచ్చని స్పష్టం చేశారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణరెడ్డికి రిమాండ్

**హైదరాబాద్, జులై 29 (నమస్తేఉదయం)**

ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో అరెస్టయిన ట్రైనీ ఐపీఎస్ ఎం. ఉదయ్ కృష్ణారెడ్డికి న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మంగళవారం అరెస్టయిన ఆయన్ను పోలీసులు బుధవారం ఉప్పర్‌పల్లి కోర్టులో హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి, ఆగస్టు 11 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఉదయ్‌ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో తనతో పాటు శిక్షణ పొందుతున్న 30 ఏళ్ల మహిళా అధికారిణిని లైంగికంగా వేధించాడని ఉదయ్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. పదే పదే లైంగిక వేధింపులకు గురిచేయడం, వాట్సాప్‌లో అసభ్యకర సందేశాలు పంపడం, వెంటపడడడం (స్టాకింగ్), అక్రమంగా నిర్బంధించడం, శారీరకంగా దాడి చేసి బెదిరింపులకు పాల్పడటం వంటివి ఫిర్యాదులో ఉన్నాయి. అంతేకాకుండా, రహస్యంగా ప్రైవేట్ వీడియో తీసి, దానిని ఆమె భర్తకు పంపి బ్లాక్‌మెయిల్ చేశారని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనెల 18న బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద లైంగిక వేధింపులు, మహిళ పట్ల నేరపూరిత బలప్రయోగం, గోప్యతకు భంగం కలిగించడం, అశ్లీల సమాచారాన్ని ప్రసారం చేయడం వంటి అభియోగాలతో కేసు నమోదు చేశారు. అరెస్టు అనంతరం పోలీసులు ఉదయ్‌ను అశోక్ నగర్‌లోని ఆయన నివాసానికి తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసినట్లు సమాచారం. మరోవైపు, తనపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవమని, న్యాయవ్యవస్థపై తనకు నమ్మకం ఉందని ఉదయ్ కృష్ణారెడ్డి ఇటీవల సోషల్ మీడియా ద్వారా తెలిపారు. బాధితురాలితో తనకు ఏడాదిగా (2025 జూన్ 2025) సంబంధం ఉందని, ఆమెకు వివాహం జరిగిన తర్వాత కూడా అది కొనసాగిందని ఆయన వాదిస్తున్నారు. తమ సంబంధం ఇద్దరి అంగీకారంతోనే జరిగిందని నిరూపించడానికి తన వద్ద ఫొటోలు, వీడియోల రూపంలో ఆధారాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 21న మోతీనగర్‌లోని బంధువుల ఇంట్లో అపస్మారక స్థితిలో కనిపించడంతో ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. ఇది ఆత్మహత్యాయత్నమని ప్రచారం జరిగినా, సానుభూతి కోసమే ఇలా చేసి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక ఆయన అదృశ్యమయ్యారని వార్తలు వచ్చాయి. అయితే, తనపై ఆరోపణలు రావడంతో అనారోగ్యం పాలైన నాయనమ్మను చూసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఉళ్లపాలెం వెళ్లానని, తాను పారిపోలేదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ తిరిగి వస్తుండగా మంగళవారం నాడు పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా, తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ ఉదయ్ కృష్ణారెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ కేసులో బాధితురాలికి ఇంకా నోటీసులు జారీ చేయలేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు కోర్టుకు తెలపడంతో, విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# వారి హయాంలోనే కట్టడం.. కూలడం చూశాం

**న్యూఢిల్లీ, జులై 29 (నమస్తేఉదయం)**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విమర్శించారు. నాణ్యత లోపాలతోనే కాళేశ్వరం కట్టారని అన్నారు. వారి హయాంలోనే కట్టడం, కూలడం రెండూ జరిగాయని అన్నారు. దీనిపై ఇంకా సమర్థించుకునే చర్యలు సిగ్గుచేటని అన్నారు. వారు సరిగా కట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదని మండిపడ్డారు. బ్యారేజీలో 2..3 టీఎంసీలు నిల్వ చేయమంటే 10 టీఎంసీలు ఎందుకు స్టోర్ చేశారని ప్రశ్నించారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు నీళ్లు ఇచ్చేందుకు ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకుంటామని స్పష్టం చేశారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిపుణుల సాయంతో వీలైనంత త్వరగా బ్యారేజీ మరమ్మతు పనులు పూర్తి చేస్తామన్నారు. కాళేశ్వరంపై అంతర్జాతీయ నిపుణులతో, ఎన్డీఎస్ఏ అధికారులతో చర్చిస్తున్నామని మంత్రి ఉత్తమ్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడు బ్యారేజ్‌లను టెస్టింగ్ చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఐఐటీ బాంబే, ఆఫ్రో ఇండియాతో రిహబిలిటేషన్ డిజైన్స్ వర్క్ పూర్తి



చేస్తామని వెల్లడించారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి తాము అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ప్రభుత్వం సరిగ్గా కడితే ఈ సమస్య వచ్చేది కాదని మంత్రి ఉత్తమ్ అన్నారు. కాళేశ్వరం కూలిపోవడానికి ప్రధాన కారణం నాసిరకం డిజైన్, నాసిరకం నిర్మాణమేనని వెల్లడించారు. మాజీ మంత్రి కేటీఆర్ కంటే తెలివైన మేధావులు తమకు సలహాలు ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంపై ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. గేట్లు ఎత్తిపెట్టి ఉండాలనే విషయాన్ని ఎన్డీఎస్ఏ అధికారులు స్పష్టం చేశారని అన్నారు. కాపర్ డ్యాం కట్టాలా, వద్దా అని ఎన్డీఎస్ఏ అధికారుల సలహా ప్రకారమే నడుచుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సమావేశం ఈనెల 31వ తేదీన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీడబ్ల్యూసీ, తెలంగాణ ప్రభుత్వంతో ఈ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కాళేశ్వరంపై ఎలా ముందుకెళ్లాలనే విషయంపై ఈ సమావేశంలో చర్చిస్తామని అన్నారు. ఎన్డీఎస్ఏ అధికారులు లిఖితపూర్వకంగా ఇచ్చే సూచనల ప్రకారం ముందుకెళ్తామని స్పష్టం చేశారు. హైడ్రాపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దగ్గర ఉన్న శాఖనని.. వారే దానిపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. హైడ్రాపై ముఖ్యమంత్రి మాట్లాడిన తర్వాత తాను మాట్లాడటం సబబు కాదని చెప్పుకొచ్చారు. మున్సిపల్ శాఖ సీఎం పరిధిలోనే ఉందని, ఆయనే నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు.



# జూరాలకు పోటెత్తిన వరద

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 29(నమస్తేఉదయం)**

కృష్ణా బేసిన్‌లో కురుస్తున్న భారీ వర్షాలతో కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుకు వరద పోటెత్తుతున్నది. దీంతో కర్ణాటకు జలాశయాల నుంచి భారీగా వరద నీరు జూరాల జలాశయానికి వచ్చి చేరుతుండటంతో జూరాల వద్ద కృష్ణమ్మ జలసందడి చేస్తోంది. బుధవారం సాయంత్రం కర్ణాటక లోని ఆల్మట్టికి ఇన్‌ఫ్లో 68,525 క్యూసెక్కులు ఉండగా అవుట్‌ఫ్లో 80,000 క్యూసెక్కులుగా నమోదైంది. ఆల్మట్టి సామర్థ్యం 129.72 టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 118.221 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. నారాయణపూర్ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 62,171 క్యూసెక్కులు ఉండగా.. అవుట్‌ఫ్లో 89,520 క్యూసెక్కులు నమోదైంది. నారాయణపూర్ సామర్థ్యం 33.313 టీఎంసీలకుగానూ 31.41 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. కర్ణాటక జలాశయాల నుంచి కృష్ణానదిలోకి 89,520 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు జూరాల ప్రాజెక్టు అధికారులు తెలిపారు. బుధవారం రాత్రికి జూరాలకు 53,000 ఇన్ ఫ్లో నమోదుకాగ , అవుట్ ఫ్లో 46,060 క్యూసెక్కులు నమోదైంది. అలాగే ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లకు గాను.. ప్రస్తుత నీటిమట్టం 317.12 మీటర్లకు చేరింది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి సామర్థ్యం 6.951 టీఎంసీలుగా నమోదు అయ్యింది. వరద ప్రవాహం నేపథ్యంలో మరోవైపు జూరాల మీద ఆదారపడిన ఉన్న ఎత్తిపోతల పథకాల్లో లిఫ్టులను ప్రారంభించారు. విద్యుత్ ఉత్పత్తికి 40,613, నెట్టెంపాడు ఎత్తిపోతలకు 1500 క్యూసెక్కులు, భీమా-1కు 1300 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలకు 630 క్యూసెక్కులు, కుడి కాలువకు 500, ఎడమ కాలువకు 870, సమాంతర కాలువకు 600 క్యూసెక్కుల చొప్పున వరద నీటిని విడుదల చేస్తున్నారు



# పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

చట్టానికి సవరణలు చేస్తూ రూపొందించిన ఈ కొత్త బిల్లులో అత్యంత కఠినమైన నిబంధనలను చేర్చారు. దీని ప్రకారం పరీక్షల నిర్వహణలో అక్రమాలకు పాల్పడినట్లు రుజువైతే దోషులకు గరిష్ఠంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. అంతేగాక దోషుల ఆస్తులను జప్తు చేసే అధికారాన్ని కూడా ఈ చట్టం కల్పిస్తుంది. ఈ తరహా కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. ఈ కోర్టులు మూడు నెలల వ్యవధిలోనే విచారణ పూర్తి చేసి తీర్పు వెలువరించాల్సి ఉంటుంది.

ఇటీవల నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా పెను దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా కఠినమైన చట్టం తీసుకువస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ తర్వాత కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

నీట్ అక్రమాలు, ఇతర పరీక్షల్లో అవకతవకాలపైన జులై 20న 'కాక్‌రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలో 'సంసద్ చలో' పేరిట వందలాది మంది విద్యార్థులు భారీ నిరసన చేపట్టారు. ఈ ఆందోళన హింసాత్మకంగా మారడంతో పోలీసులు, నిరసనకారుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జులై 25న తన పదవికి రాజీనామా చేశారు. ఈ రాజకీయ ఒత్తిడి, దేశవ్యాప్త నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం ఈ కఠిన చట్టాన్ని తీసుకురావడం గమనార్హం.

# రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

## సాగునీటి విషయమై ఎలాంటి అపోహలు వద్దు... జూరాల కుడి కాలువకు సాగు నీటిని విడుదల చేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల







**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 29(నమస్తేఉదయం)**

రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని, సాగునీటి విషయమై ఎలాంటి అపోహలు, ఆందోళనలు చెందవద్దని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ధరూర్ మండలం జూరాల ప్రాజెక్టు కుడికాలువ ద్వారా సాగుకు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎగువ ప్రాంతాల్లో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గినా, రైతుల పంట అవసరాలను దృష్టిలో ఉంచుకుని జూరాల కాలువలకు నీటిని విడుదల చేయడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి, సహచర ఎమ్మెల్యేలకు గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాంతవాసి కావడంతో రైతుల కష్టాలు బాగా తెలిసిన నాయకుడిగా నీటి విడుదల నిర్ణయం తీసుకున్నారని, దాదాపు 30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. జూరాలకు వస్తున్న ఇన్-ఫ్లోను దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పరిధిలోని ర్యాలంపాడు, గూడెందొడ్డి పంప్‌హౌస్ మోటార్లను ఇప్పటికే ప్రారంభించామని, రిజర్వాయర్ల ద్వారా కాలువలకు నీటిని తరలిస్తున్నామని తెలిపారు. ఎగువనున్న నారాయణపూర్ డ్యామ్ గేట్లు కూడా ఎత్తి జూరాలకు మరింత నీటిని విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. కాలువలకు విడుదల చేసిన నీటిని రైతులు వృథా చేయకుండా, రెండు పంటల అవసరాలకు సరిపోయేలా దశలవారీగా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి లభ్యతను బట్టి వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, ఆకుకూరలు, కూరగాయలు మరియు పండ్ల తోటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్లను చైతన్యం చేయడంలో రాజకీయ పార్టీల నాయకులు చొరవ తీసుకోవాలి



కిస్మత్ పూర్ లోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో సర్ కార్యక్రమం పై అధికారులు, రాజకీయ పార్టీల నాయకుల తో సమావేశం నిర్వహించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి



### ఓటరు నమోదు కార్యక్రమాన్ని 100 శాతం చేపట్టడానికి సహకరించాలి

### సర్ పై రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూలై 29 (నమస్తేఉదయం) :**

ఓటరు జాబితాలో పేర్ల నమోదుకు ఇంకా ఐదు రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకొని 100% ఓటర్లు తమ పేర్లు నమోదు చేసుకునేలా చైతన్యం తీసుకురావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈ ఆర్ ఓ), జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం కిస్మత్ పూర్ లోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం నాటికి రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 57.2% ఓటర్ల పేర్లు డిజిటలైజ్డ్ చేయడం జరిగిందన్నారు. 3. 62 లక్షల కు పైగా ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వడం జరిగిందన్నారు. చాలామంది ఓటర్లు నేటికీ తమ ఓటు గ్రామాలలో ఉంచుకోవాలా...? లేదా ఇక్కడ ఉండేలా చూసుకోవాలా అనే సందిగ్ధం లో ఉన్నారన్నారు. వాళ్ళందరికీ అవగాహన కల్పించి ఏదో ఒకచోట హోటర్ గా నమోదు అయ్యేలా చైతన్యం చేయాలన్నారు.

**9 పోలింగ్ స్టేషన్ ల ప్రాంతాల మార్పు:**

హైదర్షా కోట్, బుద్వేల్, గంధం గూడ ప్రాంతాలలో ఎం పీ పీ స్కూల్ లలో ఉన్న పోలింగ్ బూత్ లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లకు మార్చడం జరిగిందన్నారు. శంషాబాద్ లో రోడ్డుకు ఎడమ వైపు ఉన్న వారు రోడ్డు దాటి కుడి వైపు వెళ్ళి ఓటు వేయాల్సి ఉండేదని, ప్రస్తుతం అలా కాకుండా ఎడమ వైపు ననే ఓటు వేసేలా పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

**36 పోలింగ్ బూత్ లను ఇతర పోలింగ్ బూత్ లలో మెర్జింగ్**

రాజేంద్రనగర్ నియోజకవర్గం లో 547 పోలింగ్ బూత్ లు ఉండగా వాటిలోని 36 పోలింగ్ కేంద్రాలను తగ్గించి పక్కనే ఉన్న మిగతా పోలింగ్ స్టేషన్ లలోకి మార్చడం జరిగిందన్నారు. అంటే ఇక మీదట నియోజకవర్గం లో 511 పోలింగ్ స్టేషన్ లే ఉంటాయన్నారు.



## రాజేంద్రనగర్ పోలీస్ ఇన్స్పెక్టర్‌గా వెంకటేష్

### ఇక్కడ పనిచేసిన ఇన్ స్పెక్టర్ ముత్తు యాదవ్, బదిలీ

### రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ నూతన అధికారికి స్వాగతం పలికిన నాయకులు

### బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన వీడ్కోలు

**రాజేంద్రనగర్,జులై29(నమస్తేఉదయం)**

రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ నూతన స్టేషన్ హౌస్ అధికారి వెంకటేష్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి,వారి పదవీకాలం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ఇంతకాలం రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ స్టేషన్ హౌస్ అధికారిగా విధులు నిర్వహించిన ముత్తు యాదవ్‌కు బదిలీ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు.ప్రజలకు అందించిన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నూతన అధికారి వెంకటేష్‌కు స్థానిక ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరగా,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ-గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి శ్రీధర్,దర్గా ఖలీజ్ ఖాన్,కార్పొరేటర్ అస్లంబిన్ అహ్మద్,ధీరజ్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అర్హులైన ఓటర్లంతా నమోదు పత్రాలు పూర్తి చేసి వెంటనే పోలింగ్ స్థాయి అధికారులకు అందజేయాలి

### జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

### ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం..

**రాజేంద్రనగర్,జులై29(నమస్తేఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని కిస్మత్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ కమిషనర్ హాజరై ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై రాజకీయ పార్టీల నాయకులకు వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... లక్ష్మీగూడ, మైలార్‌దేవ్‌పల్లి,కాటేదాన్,గగన్‌పహాడ్,శాస్త్రిపురం,బుద్వేలు ప్రాంతాలకు చెందిన మొత్తం 86పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,07,441మంది ఓటర్లు నమోదై ఉన్నట్లు తెలిపారు.వీరిలో ఇప్పటివరకు 53,264మంది ఓటర్ల వివరాల డిజిటలీకరణ పూర్తయిందని,మరో 47,714మంది ఓటర్ల వివరాలు ఇంకా డిజిటలీకరణ కావాల్సి ఉందని వెల్లడించారు.ఆ వివరాలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఓటరు నమోదు పత్రాన్ని పూర్తిగా నింపి వీలైనంత త్వరగా సంబంధిత పోలింగ్ స్థాయి అధికారికి అందజేయాలని అధికారులు సూచించారు.ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాజకీయ పార్టీల నాయకులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశంపై కూడా చర్చించినట్లు అధికారులు తెలిపారు.ఇప్పటికీ నమోదు పత్రాలు సమర్పించని అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల యాదయ్య,సరికొండ దుర్గేష్,నాగేష్,విజయ్,రవీందర్,డివిజన్ ఉపాధ్యక్షుడు వీర్లపల్లి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు

## ఉద్యాన శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారుల నియామకాలను వెంటనే చేపట్టాలి

**బుద్వేల్, జూలై 29 (నమస్తేఉదయం)**

ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారుల నియామకాలను చేపట్టాలని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు కోరారు. బుధవారం గాంధీభవన్ లో బుధవారం జరిగిన మంత్రుల ముఖాముఖీ కార్యక్రమంలో విద్యార్థులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాం నాయకులు నాగులపల్లి సంగారెడ్డి, సాయికిరణ్, చంటి లు మాట్లాడుతు, ఉద్యాన శాఖ లో ఖాళీలను వెం టనే పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో హార్టికల్చర్ కోర్సు, ఉద్యాన కళాశాల ఏర్పాటు ప్రతిపాదనను ఉప సంహరించుకుని ఉద్యాన విశ్వవిద్యాలయంలోనే కొనసాగిస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. విద్యార్థుల వినతి పై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సానుకూలంగా స్పందించారని విద్యార్థులు తెలిపారు . వ్యవసాయ విశ్వవిద్యాలయం లో హార్టికల్చర్ కోర్సు, ఉద్యాన కళాశాల ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారన్నారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలోనే కొనసాగుతుందని తెలిపారన్నారు. ఉద్యాన అధికారులు. ఉద్యాన విస్తరణ అధికారుల నియామకాలను చేపట్టడానికి కృషి చేస్తామని తెలిపారన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హామీలకు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ రేషన్ కార్డుదారులకు అత్యవసర విజ్ఞప్తి

**బుద్వేల్, జూలై 29 (నమస్తేఉదయం) :**

రేషన్ కార్డులో పేరున్న 8 సంవత్సరాలు పైబడిన ప్రతి సభ్యుడు తప్పనిసరిగా జులై 31 లోపు ఈ కె వై సీ పూర్తి చేయాలి. ఈ కే వై సీ చేయకపోతే:

రేషన్ కార్డు ఇనాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. నెలవారీ రేషన్ సరుకులు నిలిచిపోవచ్చు. కొత్త స్మార్ట్ రేషన్ కార్డు పొందడంలో ఇబ్బందులు ఎదురుకావచ్చు.

**ఈ కే వై సీ కోసం ఏం చేయాలి?**

మీ ఒరిజినల్ ఆధార్ కార్డుతో సమీపంలోని రేషన్ షాప్ లేదా మీసేవా కేంద్రానికి వెళ్లి ఉచితంగా ఈ కే వై సీ పూర్తి చేసుకోండి. ఇందుకోసం జులై 31వ తేదీ చివరి గడువు ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి



## గగన్ పహాడ్‌లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**రాజేంద్రనగర్, జూలై29 (నమస్తేఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ నేషనల్ హైవే షిరిడి సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గురు పౌర్ణమి పురస్కరించుకొని దత్త సాయిని పంచామృతాలతో అభిషేకం హోమం హారతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ, సీనియర్ నాయకులు టి శ్రీరాములు, సత్తిరెడ్డి, హనుమాన్ జి ,టి శ్రీశైలం, అమిత్ కుమార్, నాగరాజు ,శ్యాంసుందర్, రాజు ,పాండు ,విష్ణు ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.





గురు పూర్ణిమ సందర్భంగా తమకు 25 సంవత్సరాలుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఉచితంగా యోగా నేర్పిస్తున్న శర్మాజీ గురు ను సన్మానించి బహుమతులు అందచేస్తున్న యోగా విద్యార్థులు

## వ్యవసాయ వర్సిటీ లో డిగ్రీ ప్రవేశాల దరఖాస్తు గడువు ఆగష్టు 13 వ తేదీ వరకూ పొడిగింపు

### అదనంగా మరో 360 బీ.ఎస్సీ(అగ్రికల్చర్ ) సీట్లు- ఉప కులపతి అల్దాస్ జానయ్య.



**బుద్వేల్, జూలై 29 (నమస్తేఉదయం) :**

2026-27 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం అందిస్తున్న బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ మరియు ఇతర కోర్సుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువు ని ఆగష్టు 13 వ తేదీ వరకూ పొడిగించినట్లు ఉప కులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. తెలంగాణా ఎప్ సెట్-2026 లో అర్హత సాధించిన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని జానయ్య సూచించారు. ఈ ఏడాది మరో 360 బీ ఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు.గత ఏడాది కొత్త గా ప్రారంభించిన కొడంగల్,హుజూర్ నగర్, డిచ్ పల్లి కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ఒక్కో కళాశాల లో అదనం గా 120 సీట్లు భర్తీ చేయనున్నట్లు అల్దాస్ జానయ్య వివరించారు.అభ్యర్థులు పూర్తి వివరాల కోసం విశ్వ విద్యాలయం వెబ్ సైట్ ఫ్ట్రజూం://జూయ్ఘబ.వసబ.అఅ/ ని సందర్శించ వలసింది గా ఆయన సూచించారు.

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం- కొత్త కోర్సులు- అపార ఉద్యోగ అవకాశాలు :**

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అంది పుచ్చుకుంటూ విశ్వ విద్యాలయం ముందుకు వెళ్తోందని అల్దాస్ జానయ్య తెలిపారు.తాను ఉప కులపతి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అమలు చేస్తున్న అనేక సంస్కరణల వల్ల విశ్వ విద్యాలయం 37 వ ర్యాంకు నుండి మెరుగు పడి 19 వ ర్యాంక్ లో నిలిచిందని జానయ్య తెలిపారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ అగ్రికల్చర్ తదితర అధునాతన పరిజ్ఞానాలలో కొత్త కోర్సులు ప్రవేశ పెడుతున్నామని ఆయన తెలిపారు . మారుతున్న అవసరాలకి అనుగుణం గా కోర్సుల సిలబస్ లో కూడా ఎప్పటికప్పుడు మార్పులు ,చేర్పులు తీసుకుని వస్తున్నామని వివరించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అయిన కృత్రిమ మేధస్సు పై నూతన కోర్సులు కూడా ప్రవేశపెట్టి విద్యార్థులకు సాంకేతికతతో కూడిన విద్యాభోదన అందించడం వల్ల అగ్రి కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాధి అవకాశాలు గణనీయం గా పెరుగుతున్నాయని అల్దాస్ జానయ్య వివరించారు.

## రాజేంద్రనగర్ ఇన్స్‌పెక్టర్‌గా ఆర్ వెంకటేశ

**బుద్వేల్, జూలై 29 (నమస్తేఉదయం) :**




రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ను కలిసి మొక్కను బహుకరిస్తున్న రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ ఆర్ వెంకటేష్

రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ గా ఆర్ వెంకటేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరిం చారు. రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ గా పనిచేసిన ఎం ముత్తు యాదవ్ జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో గోల్కొండ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తున్న ఆర్ వెంకటేశ్ రాజేంద్రనగర్ లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్ ను కలసి మొక్క ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆర్ వెంకటేశ్ మాట్లాడుతూ, తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, రాజేంద్రనగర్ డీసీపీ ఎస్ శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్ ల మార్గదర్శనంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలను కాపాడటానికి కృ షి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉండి పనిచేస్తానన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కె మహేందర్

## వినాయక ఉత్సవాలలో చురుకుగా పాల్గొనాలి

**బుద్వేల్ ,జూలై 29 (నమస్తేఉదయం)**

సెప్టెంబరు 14న ప్రారంభమయ్యే వినాయక చవితి మొదలుకొని 25వ తేదీ వరకు జరిగే వినాయక నవరాత్రులలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి నాయకులు చురుకుగా పాల్గొనాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యదర్శి కె మహేందర్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ లో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ వై.శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గురువారం కిస్మత్పూర్ లో జరుగనున్న వినాయక చవితి ఏర్పాట్ల సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొని మంటపాల నిర్వాహణ లో అధికారుల సహకారాలు, విద్యుత్, మంచినీటి సౌకర్యం. వినాయక కొలనుల సుందరీకరణ, పోలీస్ బం దోబస్తు, విద్యుత్ సమస్యలన్నింటిని అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పారిశుధ్య నిర్వాహణ, రోడ్ల అభివృద్ధి పై సుదీర్ఘంగా చర్చించి అభివృద్ధి పనులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నమోని మల్లేశ్ యాదవ్, జోగి రవి. జి బాబు రావు, పి రవీందర్, బొమ్మరాజు నర్సింహ్మా, బండారి బాలక్రిష్ణ, ఈ వేణుగోపాల్, డి యాదగిరి, పవన్ సాయి, పెంటయ్య, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, రాములు, అం జనేయులు లు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో ప్రతి ఓటరు తప్పనిసరిగా సహకరించాలి..

### అత్తాపూర్,హైదర్‌గూడలో సహాయ కేంద్రాల పరిశీలన చేసిన సేవెళ్ల మహేందర్

**రాజేంద్రనగర్,జులై29(నమస్తేఉదయం)**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని,తమ వివరాలను సకాలంలో సమర్పించి ఓటు హక్కును పరిరక్షించుకోవాలని మేడ్చల్ జిల్లా ప్రభారి,రాష్ట్ర యువమోర్చ మాజీ అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ పిలుపునిచ్చారు.రాష్ట్ర పార్టీ చేపట్టిన మండల ఇరవై నాలుగు గంటల ప్రవాస్ యోజనలో భాగంగా ఆయన అత్తాపూర్,హైదర్‌గూడ డివిజన్‌ల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక సహాయ కేంద్రాల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సహాయ కేంద్రాలను సందర్శించిన సేవెళ్ల మహేందర్,దాదాపు నలభై పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న నమోదు,ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు




తలెత్తకుండా అవసరమైన సహాయం అందించాలని సూచించారు.అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి రంగారెడ్డి జిల్లా కార్యాలయ కార్యదర్శి సాబాద విజయ్ కుమార్,పార్టీ క్రియాశీల సభ్యురాలు సాబాద స్వప్న నివాసంలో మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సేవెళ్ల మహేందర్ మాట్లాడుతూ...ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు తప్పనిసరిగా తన నమోదు పత్రాన్ని పూర్తిగా నింపి సంబంధిత అధికారులకు అందజేయాలని కోరారు.ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే సహాయ కేంద్రాల ద్వారా నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.ఇప్పటికీ నమోదు పత్రాలు అందని వారు తమ ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్ కార్డుతో సహాయ కేంద్రానికి వస్తే,సంబంధిత పోలింగ్ స్థాయి అధికారి వద్ద వారి నమోదు పత్రం వివరాలను పార్టీ కార్యకర్తలు సాంకేతిక సౌకర్యాల ద్వారా గుర్తించి అందజేస్తారని చెప్పారు.చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా నమోదు పత్రాలను సమర్పించాలని,లేకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే అవకాశం ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు.సకాలంలో నమోదు పత్రాలు సమర్పించిన వారికి మాత్రమే అనంతర దశలో వివరాల సవరణ,మార్పులు,చేర్పులు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రతి ఓటరు తన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మోంద్ర కొమురయ్య,కాడెం సుధాకర్,సుదర్శన్ ప్రసాద్ తివారి,ఎస్.జయానంద్ రెడ్డి,కాకులారం కృష్ణ,కే.కిరణ్ చారి,పి.వెంకట్ రెడ్డి,విజయ్ స్వామి,బీట్కూరి సతీష్,జీ.అమర్‌నాథ్ రెడ్డి,ఎస్.వాసు,శశికాంత్ శర్మ,మిద్దెల సరిత,విజయలక్ష్మి,నారగూడెం సోమ్‌నాథ్ రెడ్డి,ఎస్.మణికంఠ,శివరాజ్ గౌడ్,వంశీ,తాటి రాజు,కైల రవీందర్ రెడ్డి,సులిగె శ్రీనివాస్,ఎన్.విశ్వనాథ్ రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పోలింగ్ స్థాయి అధికారులు నిషిత,ప్రభు గౌడ్,మౌనిక,శోభన్,అనురాధ తదితరులు పాల్గొన్నారు.



# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్‌చెరు

### ఎస్ఐఆర్‌లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత

### ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం స్థానికంగానే ఓటరు నమోదు చేయించుకోండి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి

**పటాన్ చెరు, జూలై 29 (నమస్తేఉదయం)**

మినీ ఇండియగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న ఇతర రాష్ట్రాల ఓటర్లు స్థానికంగానే తమ ఓటు వివరాలను నమోదు చేసుకుని పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో రాజస్థాన్, గుజరాత్, శ్రీకాకుళం, రాయలసీమ ప్రాంతాలకు చెందిన ప్రజలతోపాటు, వివిధ రంగాల వ్యాపారస్తులతో ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై దిశ నిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం 25 సంవత్సరాల తర్వాత ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపడుతోందాన్ని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రజలు స్థానికంగా నివాసమే ఏర్పాటు చేసుకొని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారందరూ విధిగా స్థానికంగానే ఓటరు వివరాలు నమోదు చేసుకోవాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రజలందరినీ సొంత బిడ్డల వలె చూసుకుంటున్నామని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రత్యేకంగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియడానికి మరో ఐదు రోజుల సమయం మాత్రమే ఉందని వివరాలు నమోదు చేయించుకోని వారందరూ తప్పనిసరిగా వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, విజయ్ కుమార్, బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, దామోదర్ రెడ్డి, తేజ, రాజు, రామ్మోహన్, వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పాల్గొన్నారు.



### బొల్లారంలో సఫాయి కార్మికులతో

# కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి ఆత్మీయ కలయిక

### కుమారుడి పుట్టినరోజు సందర్భంగా విందుతో పాటు ఆర్థిక సాయం అందజేత



**పటాన్ చెరు జూలై 29 ( నమస్తేఉదయం):**


బొల్లారం బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన కుమారుడు కొత్వాల్ జయరాం రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జరిపిన వేడుకలను వినూత్నంగా, ఆదర్శవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొల్లారం డివిజన్ పరిధిలోని సఫాయి కార్మికులకు ఆయన ఆత్మీయ విందు ఏర్పాటు చేసి, వారికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సఫాయి కార్మికులతో మాట్లాడుతూ తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా తన కొడుకుని, కుటుంబాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఆనంద్ కృష్ణారెడ్డి ఉదారతకు సఫాయి కార్మికులు భావోద్వేగానికి లోనయ్యారు. సఫాయి కార్మికులైన తమ పట్ల చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలను తాము ఎప్పటికీ మరచిపోలేమని, మీరు, మీ కుటుంబ సభ్యులందరూ ఎల్లప్పుడూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామని మనస్ఫూర్తిగా దీవించారు. మీ ఆశీస్సులే నా కుటుంబానికి కొండంత అండ అని,కులాలతో, మతాలతో సంబంధం లేకుండా ఆకలితో ఉన్న పేదవాడి కడుపు నింపడమే తన ప్రధాన లక్ష్యమని పేదవారికి సాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఉందని ఆనంద్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# ఒకేసారి వికశించిన 26 బ్రహ్మ కమలాలు..

### షాద్ నగర్‌లో గుత్తులు గుత్తులుగా బ్రహ్మ కమలాలు

**షాద్ నగర్, జూలై 29(నమస్తేఉదయం)**

బ్రహ్మ కమలం ఒక దైవిక పుష్పం. ఇది చాలా అరుదైన పుష్పం.. రాత్రిపూట వికసించి ఉదయానికి వాడిపోయే ప్రత్యేకత దీనికి ఉంది. బ్రహ్మ కమలం మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉంది. ఈ అరుదైన పుష్పం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఆఫీసర్స్ కాలనీలోయం.సునీత, వెంకట్ రెడ్డి (రెవిన్యూ ఇన్స్పెక్టర్)దంపతుల ఇంట్లో ఒకేసారి గుత్తులు గుత్తులుగా 26 పుష్పాలు వికశించి చూపరులను ఆకట్టుకుంది. ప్రకృతిలో రకరకాల పువ్వులున్నాయి. అటువంటి పువ్వుల్లో ఒకటి బ్రహ్మ కమలం. ఈ పువ్వులకు హిందూ మతంలో పువ్వులకు విశిష్ట స్థానం ఉంది. హిమాలయాల్లో కనిపించే ఈ అరుదైన మొక్కను ఇప్పుడు ఇంట్లో కూడా పెంచుకుంటున్నారు. మొగ్గ తొడిగిన తర్వాత రెండు, మూడు వారాలకు ఈ బ్రహ్మ కమలం



పూసిన బ్రహ్మ కమలం పువ్వును చూపిస్తున్న సునీత

వికశిస్తుంది. అయితే ఈ అరుదైన పుష్పం రాత్రి సమయంలో మాత్రమే వికశిస్తాయి. ఉదయం వాడిపోతాయి. అయితే బ్రహ్మ కమలాలు వికశించినప్పుడు వచ్చే పరిమళం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. మతపరమైన ప్రాముఖ్యం, పౌరాణిక నేపథ్యం ఉన్న ఈ బ్రహ్మ కమలం ఒకేసారి పదుల సంఖ్యలో వికశించి చూపరులను ఆకట్టుకున్నాయి.

సునీత వెంకట్ రెడ్డి దంపతుల ఇంట్లో బ్రహ్మకమలం పుష్పాలు వికసించి ఒకేసారి ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 26 పుష్పాలు విరబూసాయి. గతంలో ఇదే మొక్కకు 24 పుష్పాలు వికశించాయి. ఈసారి 26 పువ్వులు విరగబుశాయి. ఈ పువ్వులు పూచిన ఇంట్లో సమస్యలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక నమ్మకం. అయితే రాత్రి సమయంలో పూసే ఈ పువ్వులు సూర్యోదయానికి ముందే వాడిపోతాయి. బ్రహ్మ కమలం వికసించే ప్రదేశం పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకనే చాలామంది ఇళ్లలో బ్రహ్మ కమలం మొక్కను పెంచుతారు. ఈ మొక్క ఉన్న ఇంట్లో లక్ష్మీదేవి నివాసం ఉండటంతో పాటు ఆనందం, శాంతి, శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు. అంతేకాదు బ్రహ్మ కమలం వికసించిన ఇంట్లో అప్పటి వరకూ ఉన్న సమస్యలు తొలగిపోతాయని విశ్వాసం..







# వైభవంగా గురుపూర్ణిమ వేడుకలు

### వరాంపల్లి సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ఘనంగా నిర్వహణ

**రాజేంద్రనగర్,జులై29(నమస్తేఉదయం)**

వేదవ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా శివరాంపల్లిలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గురుపూర్ణిమ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి ఏ.పుల్లారావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని పేర్కొన్నారు.విద్యార్థి జీవితంలో పుస్తకం,కలం అత్యంత శక్తివంతమైన సాధనాలని,వాటితోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు.గురువుపై విశ్వాసం,క్రమశిక్షణ,పట్టుదల ఉంటే ప్రపంచంలో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.తన విద్యాభ్యాసం,ఉద్యోగ జీవితానికి సంబంధించిన అనుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ విద్య ప్రాముఖ్యతను వివరించారు.పాఠశాల అధ్యక్షుడు పెండ్యాల చంద్రమోహన్ మాట్లాడుతూ...గురుపూర్ణిమ భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన పర్వదినమని,గురువులను గౌరవించడం ప్రతి విద్యార్థి కర్తవ్యమని అన్నారు.పాఠశాల విద్యతో పాటు సంస్కారవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శనలు,గురుభక్తిని ప్రతిబింబించే ప్రదర్శనలు సభకు విచ్చేసిన అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి.విద్యార్థుల ప్రతిభను అతిథులు అభినందించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల కమిటీ సభ్యులు ముఖ్య అతిథి ఏ.పుల్లారావును ఘనంగా సన్మానించారు.అలాగే కాసోజు భూషణ్,రాఘవరెడ్డి,హారతి చక్రపాణిలను సత్కరించారు.పాఠశాల ప్రధానాచార్యుడు మద్దెల పద్మరాములు,ఆచార్య బృందాన్ని కమిటీ సభ్యులు,విద్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు,బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాసోజు భూషణ్,పెండ్యాల చంద్రమోహన్,సదాల చంద్రారెడ్డి,గొట్టే అనిల్,కందాడ జంగారెడ్డి,షీలా సంతోష్,గుమ్మడి మోహన్ రెడ్డి,హారతి చక్రపాణి,సాంబ భిక్షపతి,ఆకుల జగదీష్,జయరామ్, నాగరాజు, వెంకటేశ్వర్లు,రాఘవరెడ్డి,ప్రధానాచార్యుడు మద్దెల పద్మరాములు,ఆచార్య బృందం,విద్యార్థులు,తల్లిదండ్రులు,పాఠశాల కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# గురుపౌర్ణిమ సందర్భంగా యోగా గురువు మూల్‌చంద్ శర్మకు ఘన సన్మానం

### 25ఏళ్లుగా ఉచితంగా యోగా శిక్షణ అందిస్తున్న సేవలను కొనియాడిన శిష్యులు

**రాజేంద్రనగర్,జులై29(నమస్తేఉదయం)**

గురుపౌర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో యోగా శిక్షణ అందిస్తున్న మూల్‌చంద్ శర్మను యోగా విద్యార్థులు ఘనంగా సన్మానించారు.గురువుకు కృతజ్ఞతాభావం తెలియజేస్తూ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.గత 25ఏళ్లుగా ప్రతిరోజూ ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకు విద్యార్థులు,స్థానిక ప్రజలకు ఉచితంగా యోగా శిక్షణ అందిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తున్న మూల్‌చంద్ శర్మ సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.యోగ ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రమశిక్షణ,ఏకాగ్రత కూడా పెరుగుతాయని ఆయన నిరంతరం ప్రోత్సహిస్తున్నారని విద్యార్థులు తెలిపారు.గురుపౌర్ణిమ సందర్భంగా గురువును సత్కరించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని,ఎన్నో ఏళ్లుగా నిస్వార్థ సేవతో యోగా బోధిస్తూ సమాజ ఆరోగ్యానికి విశేష కృషి చేస్తున్న మూల్‌చంద్ శర్మ సేవలు ఆదర్శనీయమని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభినందించారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ–గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై.శ్రీధర్,అజిత్ సింగ్,సురేందర్ రెడ్డి పటేల్‌తో పాటు యోగా విద్యార్థులు,స్థానిక ప్రముఖులు,పలువురు పాల్గొన్నారు.




# హైడ్రా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, చెరువుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

### హైడ్రా ఉండాలి-చెరువులను కాపాడాలి

### హైడ్రా కమీషనర్ కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్

**కూకట్ పల్లి జూలై 29(నమస్తేఉదయం)**

మాదాపూర్ డివిజన్ "హైటెక్–సిటీ" పరిధిలోని తుమ్మిడి కుంట సరస్సు నందు నేడు నిర్వహించిన "హైడ్రా ఉండాలి -- చెరువులు కాపాడాలి" ర్యాలీ కార్యక్రమంలో "హైడ్రా కమీషనర్" రంగనాథ్ మద్దతుగా నిలుస్తూ, "తెలంగాణ ఫిషర్మెన్ కో-ఆపరేటివ్ సోసిటీస్ ఫెడరేషన్ చైర్మన్" మెట్టు సాయి కుమార్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి" వి.జగదీశ్వర్ గౌడ్ తో కలిసి 'ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు'పట్వారీ శశిధర్ నియోజకవర్గం నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని "హైడ్రా ఉండాలి -- చెరువులు కాపాడాలి" అనే నినాదంతో నిరసన చేస్తూ ప్రజలకు చెరువుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చెరువులు, కుంటలు మరియు ఇతర జలవనరులు ప్రజల జీవనాధారాలు. వీటిని ఆక్రమణల నుంచి రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. హైడ్రా వంటి వ్యవస్థలు అక్రమ ఆక్రమణలను అరికట్టి, ప్రభుత్వ భూములు మరియు జలవనరులను పరిరక్షించే దిశగా సమర్థవంతంగా పనిచేయాలని, చెరువులు ఉంటేనే భవిష్యత్ ఉంటుంది,ప్రభుత్వం చెరువుల ఆక్రమణలను అరికట్టి, హైడ్రా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, చెరువుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.చెరువుల పరిరక్షణ రాజకీయ అంశం కాదు అని, ప్రజా ప్రయోజనానికి సంబంధించిన బాధ్యత.చెరువుల ఆక్రమణలను వెంటనే తొలగించి, జలవనరులను శాశ్వతంగా రక్షించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని,పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాల ప్రయోజనాల దృష్ట్యా చెరువుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా వ్యవస్థ కొనసాగాలని ప్రభుత్వాలు చెరువుల సంరక్షణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ఈ పాదయాత్ర ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ పాదయాత్ర ర్యాలీ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించి, చెరువుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నిరసన తెలుపుతూ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మహిళల నాయకులు,యువ నాయకులు, కాలనీవాసులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదర్శ అధ్యక్షుడిగా పట్లోళ్ల కరుణాసాగర్ రెడ్డి ఎన్నిక

**పటాన్ చెరు, జూలై 29 (నమస్తేఉదయం)**

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదర్శ నూతన కార్యవర్గ ఎన్నికల్లో పట్లోళ్ల కరుణాసాగర్ రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు, అతిథులు పట్లోళ్ల కరుణాసాగర్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కరుణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, యువత అభివృద్ధి, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు వంటి సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ సభ్యులందరి సహకారంతో క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గత కార్యవర్గం అందించిన సేవలను కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులతో కలిసి సమాజ సేవలో మరిన్ని విశిష్ట కార్యక్రమాలు చేపట్టి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదర్శకు మంచి గుర్తింపు తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, ఆహ్వానితులు, సామాజిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడు పట్లోళ్ల కరుణాసాగర్ రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.